# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..



9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 225 | వరంగల్ | శనివారం, 30 మే 2026 | పేజీలు : 02









# కొలువుల జాతర..!

- **ఉపాధి అవకాశం కల్పించాలనే లక్ష్యం తో జాబ్ మేళా**
- **నిరుద్యోగ సమస్య పరిష్కరించడమే ట్రస్టు లక్ష్యం**
- **భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాలు**
- **అట్టాసంగా జాబ్ మేళా**
- **ప్రారంభించిన ట్రస్ట్ చైర్మన్ అండ్ ఫౌండర్ ఝాన్సీరెడ్డి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు తీసుకురావటమే ట్రస్టు లక్ష్యం.... ఉద్యోగుల కోసం పట్టణాలకు వెళ్లకుండా ఇలాంటి మెగా జాబ్ మేళను మరింత విస్తృతంగా నిర్మిస్తామని ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. పాలకుర్తిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నియోజవర్గం వ్యాప్తంగా నిరుద్యోగ యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. జాబ్ మేళ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లకు ఆమె అభినందించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఉద్దేశమని ట్రస్ట్ ఫౌండర్&చైర్మన్,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వరరావు కళ్యాణమండపం ఏర్పాటుచేసిన మేఘ జాబ్ మేళను స్థానిక నాయకులతో



కలిసి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్,ఫౌండర్ ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేశామని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇది మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.చదువు పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ప్రైవేట్ రంగంలో అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పడుకున్నారు.ఈ మెగా జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థుల అర్హతలను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించాయని,10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తి చేసిన యువత పాల్గొన్నారని,ఉదయం నుంచే యువత కళ్యాణ మండపానికి భారీగా చేరుకొని తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరయ్యారని అన్నారు. జాబ్ మేళా ప్రాంగణంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లు సహాయం అందించారని,యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా కెరీర్ గైడెన్స్, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారని తెలిపారు.యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు మా ట్రస్ట్ తరపున భవిష్యత్తులో కూడా మరిన్ని ఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ,పాలకుర్తి,దేవరుప్పుల,కొడకండ్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమారస్వామి గౌడ్ ,నల్ల శ్రీరామ్,ధారావత్ సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. మదా ర్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, ఎండి.సలీం, పులి గణేష్ గౌడ్, పెనుగొండ రమేష్, కామారపు సునీల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,ట్రస్ట్ సభ్యులు,నిరుద్యోగ యువత పాల్గొన్నారు.









# మహిళలు ఆర్థికంగా రాణించాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శ్రీ సోమేశ్వర మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు అసెట్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ స్థానిక పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి రుణాల వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ రాయితీ వీ ఎల్ఆర్ పొందుతూ కుటుంబ జీవనోపాదులను ద్వారా కుటుంబాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. 100% రికవరీ చేసుకొని ఎప్పటికీ మహిళా సంఘాల రుణాలను వినియోగించుకోవాలని అన్నారు.120 సంఘాలకు.5 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజీ ఎలిజిబుల్ సంఘాలకు ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్ కింద రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కారుపోతుల వెంకటేశ్వర్లు, మండల సమైక్య అధ్యక్షురాలు గుణగంటి భాగ్యలక్ష్మి, కార్యదర్శి బేజారి సుమలత, కోశాధికారి గాదరి ప్రమీల, టీజీబీ , పి ఎన్ బి, డీసీసీబీ బ్యాంకు మేనేజర్లు, సీసీ లు శోభ, యాదగిరి, ఉమా, గ్రామ సంఘాల ప్రతినిధులు వివో ఏలు పాల్గొన్నారు.



## రాజకీయంగా ఎదుర్కోలేక

# వ్యక్తిగత విమర్శలా..?

- **ఏఎంసీ వైస్ చైర్మన్ సాయి కృష్ణ**

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక పేరం రాము వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నావా..? నాపై ఒక్క నిజమైన కేసు ఉన్నా,ఆధారాలతో బయట పెట్టు... లేకపోతే ప్రజల ముందు క్షమాపణ చెప్పాలని కొడకండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జనగాం జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ చౌరస్తా పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. నా జీవితం తెరిచిన తెల్లటి పుస్తకం కానీ నీ చరిత్ర గురించి అందరికీ తెలుసు అని , అవినీతి అక్రమాలకు పాల్పడిన విషయాన్ని పేరం రాము మర్చిపోయావని గుర్తు చేశారు. రాజకీయ ఎదుగుదల ఓర్వలేక తనపై ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం తగదని అన్నారు. “ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక చవకబారు మాటలు మాట్లాడుతున్నావని తెలిపారు. చౌకబారు ఆరోపణలు, రాజకీయాలు ఇకనైనా బంద్ చేయటం మానుకోవాలని అన్నారు. రాజకీయ పరిజ్ఞానం ఉంటే హుందాగా విమర్శించు, వ్యవస్థ పరంగా రాజకీయంగా ఎదుర్కోవాలని సాయి కృష్ణ పేర్కొన్నారు. వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ చౌకబారు రాజకీయాలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు” అని హెచ్చరించారు.వ్యక్తిగత విమర్శలు ఆపకపోతే ప్రజల సమక్షంలో సమాధానం చెప్తానని అన్నారు. మరొక్కసారి తనపై వ్యక్తిగతంగా ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు.కొడకండ్ల నడి అంబేద్కర్ చౌరస్తాలోనే ప్రజల సమక్షంలో గతంలో నువ్వు పాల్పడిన అవినీతి, అక్రమాల చిట్టాను ప్రజలకు వివరిస్తానని అన్నారు. రాజకీయంగా నిలపడలేక వ్యక్తిగత దూషణలకు దిగే వాళ్లను ప్రజలు ఎప్పటికీ క్షమించరని తెలిపారు. అహంకారంతో మాట్లాడే ముందు నీ చరిత్ర గుర్తు పెట్టుకో” అంటూ సాయి కృష్ణ తీవ్ర హెచ్చరిక చేశారు.

# ఓటర్ల జాబితాలతో బీజేపీ రాజకీయాలు చేస్తోంది

- **ఓటు చోరీ ప్రయత్నాలపై అప్రమత్తంగా ఉండాలి**
- **ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**
- **ఎన్నికల్లో విజయానికి తొలి అడుగు ఓటర్ల జాబిత**
- **వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య**



**పాలకుర్తి వాణి, పరకాల :** ఇతర రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా పనిచేసిన నాయకులే తమ సొంత నియోజకవర్గాల్లో గెలవలేని ప్రమాదకర పరిస్థితులను బీజేపీ తీసుకొచ్చిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆరోపించారు. ఓటర్ల జాబితాల నిర్వహణలో నిర్లక్ష్యం, ఓటు చోరీ వంటి అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ప్రతి ఓటును కాపాడుకునే బాధ్యత బూత్ స్థాయి నాయకులపై ఉందని ఎంపీ పేర్కొన్నారు.పరకాల ఎన్ఎస్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,మహ్మద్ అయూబ్ లతో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా SIR (Special Intensive Revision) ప్రక్రియ, ఓటర్ల జాబితా నిర్వహణ, బూత్ స్థాయి బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రతి బూత్ ఏజెంట్ పార్టీకి సైనికుడిలా పనిచేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు, ఓటర్ల వివరాలు, ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలు తరచూ నివాస ప్రాంతాలు మార్చడం, అద్దె ఇళ్లలో నివసించడం, ఉద్యోగాల కారణంగా చిరునామాలు మారడం వల్ల ఓటర్ల జాబితాలో ఖచ్చితత్వం నిలుపుకోవడం సవాల్‌గా మారుతోందని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో SIR ప్రక్రియ అత్యంత కీలకమని పేర్కొన్నారు.దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో SIR పేరుతో ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న మార్పులను గమనించాలని, తెలంగాణలో ఇలాంటి పరిస్థితులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓటు చోరీ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. “మన ఓటును మనమే కాపాడుకోవాలి. ప్రతి BLA ఒక సైనికుడిలా పనిచేయాలి” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టేషనన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ

# ఆదర్శంగా చేస్తాం..

- **ఎమ్మెల్యే కడియం**




**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సర్వ సభ్య సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన ఎండి. రహీమున్నిసా, ఎండి. మాషుఖ్, బూర్ల లత, గన్ను నర్సింహులు లకు మున్సిపల్ కమిషనర్ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నూతన కో ఆప్షన్ సభ్యులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ల సంఖ్య కో ఆప్షన్ సభ్యులతో కలిపి 18నుండి 22కు పెరిగిందని అన్నారు. కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు కౌన్సిల్ లో ఓటు వేసే హక్కు తప్ప కౌన్సిలర్లకు ఉండే అన్ని హక్కులు ఉంటాయని తెలిపారు. కౌన్సిలర్లకు, నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు జూన్ 15వరకు ఒక్కో వార్డుకు 10లక్షలు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. వెంటనే మీమీ వార్డులలో అవసరమైన పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సిబ్బంది జీతాల విషయంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తూ రాజకీయాలకు అతీతంగా ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, వైస్ చైర్మన్ నీల రాజమ్మ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాటి వనాన్ని దగ్ధం చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

**పాలకుర్తి వాణి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండలం లింగగిరి లో తాటి చెట్లను కావాలనే దగ్ధం చేసిన కడగండ్ల పెద్ద యాకయ్య పై కేసు నమోదు చేయాలనీ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. లింగగిరి గ్రామంలో ఉన్న తాటి వనాన్ని యాకయ్య అనే వ్యక్తి తగులబెట్టడంతో సుమారు 20 తాటి చెట్లు పూర్తిగా కాలిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. కాలిపోయిన తాటి వనాన్ని గౌడ కులస్తులతో కలిసి శుక్రవారం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యా ప్తంగా గౌడ కులస్తులకు జీవ నాదారమైన తాటి,ఈత చెట్లను కాంట్రాక్టర్లు,రియల్ ఎస్టేట్ వ్యాపా రులు,భూస్వాములు ఇష్టా రీతిన నరికి వేయడం,దగ్ధం చేయ డం చేస్తున్నారని రమేష్ గౌడ్ ఆరోపించారు. ఇప్పటికైనా ఆబకారి శాఖ, పోలీస్ అధికారులు వెంటనే స్పందించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని,నష్ట పోయిన గీత కాత్మికులకు న్యాయం చేయాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ చెన్నారావు పేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్,లింగగిరి, గౌడ సంఘం అధ్యక్షులు పులి రమేష్ గౌడ్,ఉపాధ్యక్షులు బూర్గు శ్రీనివాస్, అమీనాబాద్ గౌడ సంఘం అధ్యక్షులు అంబాల శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు బూడిద చిన్న వెంకటేశ్వర్లు గౌడ్,పూజరి శ్రీనివాస్ గౌడ్,డైరెక్టర్లు గంగపురపు వెంకన్న,పులి అశోక్ గౌడ్,పరకాల రాజన్న గౌడ్, సట్ల నవీన్ గౌడ్, గట్టు వెంకటేశ్వర్లు గౌడ్, సప్పిడి సాగర్ గౌడ్, గట్టు ఎల్లాగౌడ్, పులి శోభన్ గౌడ్, మంద అఖిల్ గౌడ్,పులి సుమన్ గౌడ్, విలాసారాపు ఎల్లా గౌడ్, రాంబాబు గౌడ్, బొల్లెపెల్లి రాజు గౌడ్ పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341